జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 పేజీలు:20

## తెలంగాణ విమోచన దినోత్సవం



ఆలేరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై జెండావిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మోర్తాల మోహన్ రెడ్డి, బండ వీర మల్లయ్య ,చాడ రాజు, బిస నరహరి, మాలోతు శ్రీను, వట్టిపల్లి శ్రీనివాస్,యాదమ్మ, స్వరూప , బిక్షపతి ముత్తయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా పాలనతో ప్రగతికి పట్టం...!

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## - ఘనంగా ప్రజాపాలనా దినోత్సవం





మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):

ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజా పాలనలో ప్రగతి పరుగులు పెడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. ప్రజాపాలనా దినోత్సవం సందర్భంగా గురువారం పలు కార్యాలయాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ముందుగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

మిగతా 2 లో

# గిరిజనుల గుండెల్లో కేసీఆర్.. పాలాభిషేకంతో కృతజ్ఞతలు!

- రిజర్వేషన్ల పెంపుతో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు
- 3,146 తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు బాట
- మా తండాలో మా రాజ్యం' ఆకాంక్షను నెరవేర్చారని వెల్లడి
- తండాలకు రాజ్యాధికారం అందించిన కేసీఆర్‌కు గిరిజనుల కృతజ్ఞతలు





తుంగతుర్తి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):

గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేసుకుంటూ గురువారం మండల పరిధిలోని సూర్య తండ, మంచ తండా, రామన్నగూడెం తండా, దేవుని గుట్ట తండా, రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా, బాపన్ బాయ్ తండా, గుడి తండా మానాపురం, ఎనెకుంట తండా,కాశి తండా, సింగారం తండా గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

మిగతా 2 లో

# దేవరకొండ నియోజకవర్గ యువతకు సువర్ణ అవకాశం

## సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్ మేళా

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్






**దేవరకొండ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :** కల్పించడమే ధ్యేయంగా ఈ నెల 19 సెప్టెంబర్ 2026న కోదాడలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కోదాడలోని సెంట్ జోసెఫ్ సిసిఆర్ విద్యాలయం వేదికగా ఈ నెల 19న (శనివారం) ఉదయం 8:00 గంటల నుండి ఈ జాబ్ మేళా ప్రారంభం కానుంది. ఈ మెగా మేళాలో 250 కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని, వేలాది మందికి నేరుగా ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం తదితర జిల్లాల అభ్యర్థులతో పాటు దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన యువతీ యువకులు ఈ మేళాకు హాజరుకావచ్చు.

**ముఖ్య సూచనలు:**

రిజిస్ట్రేషన్: అభ్యర్థులు ముందుగా ఎశీఋఎవస్త్రుయిశీఎవశ్రీఋ.ఎశీఎ వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను ఉచితంగా నమోదు చేసుకోవాలి. ఇంటర్వ్యూ అవకాశం: ఒకే అభ్యర్థి తమ అర్హతలను బట్టి గరిష్టంగా 5 కంపెనీల ఇంటర్వ్యూలలో పాల్గొనే వీలుంది. తీసుకురావాల్సిన పత్రాలు: అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డ్ మరియు కనీసం 5 నుండి 6 బయోడేటా కాపీలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలి. నియోజక వర్గంలోని యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత సంస్థలలో ఉద్యోగాలు సాధించి స్థిరపడాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు.

---

# గిరిజనుల గుండెల్లో కేసీఆర్.. పాలాభిషేకంతో కృతజ్ఞతలు!

మొదటిపేజీ తరువాయి





ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ... గిరిజన రిజర్వేషన్లను ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కలిగాయని నాయకులు పేర్కొన్నారు.అదేవిధంగా 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా 3,146 తండాలు, గూడా లను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు స్థానిక స్వయం పాలనలో భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. ఈ నిర్ణయంతో అనేక మంది గిరిజనులు సర్పంచులు, ఉప సర్పంచు లు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులుగా రాజకీయ రంగంలోకి వచ్చారని పేర్కొన్నారు.గిరిజనుల ఆత్మగౌరవం, హక్కులు, స్వయంపాలన, అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. గిరిజనుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు.తండాలకు స్వయంపాలన అందించిన నాయకుడనీ,గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని వారు కొనియాడారు.కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు గిరిజనుల రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యానికి దోహద పడ్డాయని, గిరిజనుల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, రావులపల్లి సర్పంచ్ చింతకుంట మనోజ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుడిపాటి వీరయ్య,మల్లెపాక రాములు,తెడ్డు హరిబాబు, గడ్డం సోమేష్, ఆకారపు భాస్కర్,గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్, ధర్మనాయక్, రవి నాయక్, విరోజి నాయక్, పూర్ణా నాయక్, పుణ్యా నాయక్, వీరు, బుక్య శ్రీను,గ్రామ నాయకులు మోహన్ లాల్, యాదగిరి, వెంకన్న, శ్రీను, రమేష్, ధన్సింగ్ తో పాటు మహిళలు తార, కౌసల్య, జమ్ము, సోనా, కళ్యాణి, మీరా, సోమి తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణలో ప్రజా పాలనతో ప్రగతికి పట్టం...!

మొదటిపేజీ తరువాయి



అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఎస్ రమణారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయ,రాష్ట్ర గీతాలాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలు త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. సంక్షేమం,అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యలను అధికారులు సమర్ధవంతంగా పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి,డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, తహసిల్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

# "త్యాగాల పునాదులపై ప్రజాపాలన!"

**- ప్రజల హక్కులు, గౌరవం, సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం**

**- స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిద్దాం**

**- తుంగతుర్తి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన తీగల గిరిధర్ రెడ్డి, గుడిపాటి సైదులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి):**

ఎందరో మహనీయుల త్యాగ ఫలితం... ఎన్నో పోరాటాల స్ఫూర్తి... రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది, భారత యూనియన్ లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండలంలో గురువారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ స్థానిక





సంస్థలు గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు.తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17న జరుపుకుంటున్న "ప్రజాపాలన దినోత్సవం" సందర్భంగా మండల ప్రజలందరికీ తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు మాట్లాడుతూ... తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను నాటి చారిత్రక ఘట్టాలను స్మరించుకుంటూ దేశ సమగ్రతను సార్వభౌమాధికరణ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తోక ముడిచాడని అన్నారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగిందన్నారు.స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమం కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో ప్రజా పాలన సంకల్పమని పేర్కొన్నారు.త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా ముందుకెళ్తూ తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

## ఐద్వా మహిళ అధ్యక్షురాలుగా ఉపేంద్ర

**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండ్లగూడెం గ్రామ ఐద్వా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా చెక్కిళ్ల ఉపేంద్ర, కార్యదర్శిగా కలమ్మ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అఖిలభారత మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర ,కళావతి, ఆండాలు ,సులోచన, ధనలక్ష్మి, సబిత ,సంతోష, మహేశ్వరి ,ఊర్వసి ,జంగమ్మ సుగుణ తదితరులు ఉన్నారు.



## శ్రీ దుర్గా మాత నూతన కమిటీ అధ్యక్షునిగా బొంకూరి మల్లన్న

**ఆలేరు సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మెయిన్ రోడ్ బస్టాండ్ వద్ద శ్రీదుర్గా మాత నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏన్నుకొవడం జరిగింది.అద్యక్షులు బొంకూరి మల్లన్న, కోశాదికారి అబ్బగాని సూదాకర్ గౌడ్, కమిటీ సభ్యులు మిట్టపల్లి పాండుగౌడ్,పుర్మ. శేఖర్,ఏర్ర. బాలరాజు, పార్వతి. లింగమూర్తి గౌడ్, ఇమ్రాన్,జూకంటి. శ్రీను,కొంగరి. వెంకటేష్,శ్రీరాముల కరుణాకర్, మాటూరి. నాగరాజు గౌడ్,కోలా క్రాంతి కుమార్ గౌడ్, బొమ్మెన భాస్కర్ గౌడ్, నీల మునిరాజు, మామిడాల సురేష్, నలవాల మహేష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.



## 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన దూపటి శేఖర్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను చాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం కుటుంబంలో ఎవరైనా ఆపదలో ఉంటే సంఘం తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమయ్య గౌడ్, మల్ల బిక్షపతి ,కూరెళ్ళ మురళి ,సీస రాములు, సుదగాని నరసింహ, కంకటి నరేష్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ విగ్రహాల నిమర్జనంకు స్థల పరిశీలన

## మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని గోధుమ కుంట వద్ద గణేష్ విగ్రహాల నిమర్జనంకు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ స్థల





పరిశీలన చేసి మున్సిపల్ నుండి బార్కెట్లను క్రేను మరియు లైటింగ్ ఇతర అవసరమైన వసతులను కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమర్జనం జరిపేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల తాసిల్దార్ ఆంజనేయులు, సీఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్హెచ్ఓ ఉదయ్ కిరణ్,

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ఆలేరు సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూత అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్, సాయినాథ్, భాస్కర్ రెడ్డి మధు రెడ్డి రవీందర్ రెడ్డి సత్తయ్య స్వామి వెంకటేశు మైపాల్ అఖిల్ రెడ్డి సాయిలు అఖిల్ శివ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో ఘనంగా గణేష్ పూజలు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ



**ఆలేరు, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు భక్తులతో సందడిగా కనిపిస్తున్నాయి. స్థానిక రైల్వే స్టేషన్ ఎదురు గల్లీలో 'వీ' యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కౌన్సిలర్ యాట శివ, పాశికంటి సంపత్, సత్య న్యూస్ రిపోర్టర్ గుండు మధుసూదన్ కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు భక్తిభావంతో సాగాయి. పూజల అనంతరం గుండు మధుసూదన్ కుటుంబం ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు, స్థానికులు క్యూలైన్లలో నిలబడి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు



ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గణపతి పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఆలేరు పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథుడి ఆశీస్సులతో పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన గుండు మధుసూదన్ కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో 'వీ' యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలేజీ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి):**

కాలేజ్ సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... అర్వపల్లి, సీతారాంపురం, వెలుగుపల్లి గ్రామాల నుండి ఇంటర్ విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నామన్నారు. కాలేజీ సమయానికి బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో సూర్యాపేట నుండి తుంగతుర్తి కి రెండు బస్సులు రెగ్యులర్ రెగ్యులర్ గా నడిచేవని కానీ ఇటీవల ఒక బస్సు మాత్రమే సూర్యాపేట నుండి తుంగతుర్తి కి నడుపుతున్నారని దీనివల్ల అధికారులు బస్సు సమయాన్ని మార్పు చేయడంతో సరైన సమయానికి కాలేజీకి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో మూడు గంటలకే తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉందని ఆ తర్వాత ఆరు గంటలకు తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సు ఉండడం వల్ల కాలేజీ అనంతరం ఇంటికి వెళ్లడం ఇబ్బందిగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్వపల్లి నుండి ఉదయం 9 గంటలకు సాయంత్రం తుంగతుర్తి నుండి నాలుగు గంటలకు లేక నాలుగున్నరకు బస్సు నడిచేటట్లు చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. గతంలో మాదిరిగా బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు పి, ఇందు, స్పందన, నిహారిక, మేఘన, స్వాతి, అంజలి, సంతోష్, భారత్, పార్థసారథి, ఇందుమతి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభ నిధులు ఏమయ్యాయి

- గ్రామపంచాయతీకి 10వేల రూపాయల చొప్పున మంజూరు

- నెలన్నర అయినా ఖాతాలో జమ కాని వైనం - నిధులపై స్పష్టత కోరుతున్న సర్పంచులు








**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని గ్రామపంచాయతీలు ఒక్కొక్క గ్రామపంచాయతీకి 10 వేల చొప్పున మొత్తం 20 గ్రామ పంచాయతీలకు 2 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. అయితే నిధులు మంజూరైన నెలన్నర గడిచిన గ్రామపంచాయతీ ఖాతాలో జమ కాకపోవడం పై సర్పంచుల్లో అయోమయం నెలకొంది. గ్రామాల్లో ప్రజల సమస్యల్లో తెలుసుకోవడంతోపాటు అభివృద్ధి పనులపై చర్చించేందుకు గ్రామసభలు నిర్వహిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు సకాలంలో పంచాయతీ ఖాతాలో జమ కావలసి ఉన్నప్పటికీ ఆలస్యం కావడంపై సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైన విషయం తెలిసినప్పటికీ ఇప్పటివరకు ఖాతాలో జమ కాకపోవడంతో నిధుల విడుదల ప్రక్రియపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మంజూరైన రెండు లక్షల నిధులు ఎప్పుడు గ్రామపంచాయతీలో జమ చేస్తారు నిధులు జమ చేయడం ఆలస్యం ఎందుకు జరిగింది. అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని సర్పంచులు కోరుతున్నారు. గ్రామసభల నిర్వాణకు అవసరమైన నిధులను వెంటనే ఖాతాలో జమ చేయాలని వారు కోరుతున్నారు.

**ప్రజా పాలన డబ్బులు ఇంతవరకు**

**రాలేదు కదిరేణి గూడెం సర్పంచ్ జేట్ట లత**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభల నిర్వాణ కొరకు 10 వేల రూపాయలు మంజూరు చేసిందని తెలిసింది. ఇంతవరకు నాకు డబ్బులు రాలేదు. ప్రజా పాలన పేరుతో చేతి నుండి డబ్బులు పెట్టి ఇబ్బంది పడుతున్నాం.

**పంచాయతీ కార్యదర్శి ఖాతాలో వేషం ఎంపీడీవో ఇందిరా**

ప్రజా పాలనలో భాగంగా గ్రామసభల నిర్వహణ కొరకు మొత్తం 20 గ్రామ పంచాయతీలకు గాను ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పదివేల రూపాయలు మొత్తం 2,00,000 చొప్పున మంజూరైనాయి. వాటిని గ్రామపంచాయతీ కార్యదర్శుల ఖాతాలో జమ చేయడం జరిగింది. గ్రామ సర్పంచి కి గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని గతంలో చెప్పాము. సర్పంచులకు రాలేదని మా దృష్టికి ఎవరు తేలేదు ఎవరైనా ఉంటే ఇప్పటికైనా మాకు సమాచారం ఇవ్వాలి.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**మునగాల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ.. సృష్టికర్త, విశ్వానికి నిర్మాణకర్త అయిన విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని అన్నారు. విశ్వకర్మ జయంతిని ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి,దేవాలయ పురోహితుడు బాణాల లక్ష్మణాచార్యులు ,వేలది వెంకటప్ప చారి, కాశి నాగార్జున చారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల శివ, ముత్యాల వెంకటేశ్వర్లు, నాగమణి, ముత్యాల మంగమ్మ, సంధ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై అనుచిత ప్రచారమా..? చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే!

- హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దళిత బహుజన నాయకుల డిమాండ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం దళిత బహుజన నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ ను కించపరిచేలా 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం తీసుకురావడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సందర్భంగా కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ...హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇటీవలి కాలంలో ఈ పుస్తకంపై తెలంగాణలో పలుచోట్ల ఫిర్యాదులు, నిరసనలు కూడా నమోదయ్యాయన్నారు. అంబేద్కర్‌పై గత కొంతకాలంగా హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా అసత్య ప్రచారం చేయడం, ఆయనపై పుస్తకం ప్రచురించడం వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ పట్ల గౌరవం ఉందని చెప్పే ప్రభుత్వాలు.. ఆయనను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలోనూ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హమారా ప్రసాద్ ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు అప్పటి వార్తా నివేదికలు పేర్కొన్నాయన్నారు. అంబేద్కర్ లేకపోతే తాను ప్రధానమంత్రి అయ్యేవాడిని కాదని ప్రధాని నరేంద్ర మోదీ



గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. అంబేద్కర్ ను గౌరవించడం మాటల్లోనే కాకుండా, ఆయనపై అవమానకర ప్రచారం జరుగు తున్నప్పుడు చట్టపరమైన చర్యల ద్వారా కూడా చూపించాలని నాయకులు అన్నారు.అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా కోట్లాది మంది ప్రజలు గౌరవిస్తున్నారని పేర్కొన్న వారు.. అలాంటి వ్యక్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు, ప్రచారాలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీయకుండా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం, హోంశాఖ, పోలీసు, ఇంటెలిజెన్స్ వ్యవస్థలు ఈ వ్యవహారంపై దృష్టి సారించి వాస్తవాలను పరిశీలించి, చట్టం ఉల్లంఘన జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హమారా ప్రసాద్ తో పాటు ఆయనను ప్రేరేపించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పాత్రపై కూడా సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడకమల్ల రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, మరికంటి అశోక్, కొండగడుపుల ప్రశాంత్, బొంకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు 'మెగా' అవకాశం!

## – కోదాడ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి:

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన కోదాడ పట్టణంలోని పెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్హతలతో పాటు నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఒకే వేదికపై వివిధ ప్రముఖ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళా నిర్వహించడం మంచి అవకాశమని ఈ జాబ్ మేళా లో నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగాలను ఎంపిక చేసుకుని పాల్గొనాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.యువతలో ఉన్న ప్రతిభకు సరైన అవకాశాలు లభిస్తే వారు ఉద్యోగాల్లో స్థిరపడటం తో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుని సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడగలరని రవి గౌడ్ అన్నారు.నిరుద్యోగ యువత, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని రవి గౌడ్ కోరారు.

# ఎల్.ఓ.సి మంజూరు చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సామెల్

## - బాధిత కుటుంబానికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వడ్లకొండ వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం కోసం అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ని సంప్రదించి ఆర్థిక సహాయం కోరారు.బాధితుడి పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే సామెల్ సానుకూలంగా స్పందించి, ఆయన చికిత్స కోసం రూ. 2 లక్షల విలువైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు.మంజూరైన ఎల్.ఓ.సి పత్రాన్ని గురువారం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో బాధిత కుటుంబ సభ్యులకు ఝాన్సీ రెడ్డి 6వ వార్డు సభ్యుడు గుండ్ల శేఖర్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా తమకు ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సామెల్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా హైదరాబాద్ విలీన దినోత్సవం

## ప్రతి పల్లెలో ఎగిరిన జాతీయ జెండా



**చింతపల్లి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

చింతపల్లి వ్యాప్తంగా హైదరాబాద్ విలీన దినోత్సన్నీ జరుపుతున్నారు. ప్రభుత్వ,ప్రైవేటు అనే తేడాలేకుండా ప్రతి పల్లెలో జాతీయ జెండా ఎగరవేయడంతో పండగ వాతావరణం నెలకొంది.ఇక వివరాల్లోకి వెళ్తే నిజం నవాబ్ పాలనలో అతిపెద్ద సంస్థానంగా హైదరాబాద్ ఉండేది.భారతదేశానికి స్వతంత్రం వచ్చాక కూడా 13 నెలల పాటు బ్రిటిష్ అధీనంలోనే ఉండేది.దేశంలోనే హైదరాబాద్ విలీనం కావాలని ప్రజలు కోరుకున్న నవాబులు ఒప్పుకోలేదు.ఇక రజాకారుల పాలన సమహంలో భారతదేశ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండేది.దేశ ప్రజలకు ఉన్న పూర్తి హక్కును కోల్పోయి అరాచక పాలనలో కొట్టు మిట్టడారు.ఇక ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.నాటి నవాబుల పాలనలో ఎంతమంది భారతీయులు నెలకొరిగారు .హైదరాబాద్ సంస్థానాధిలేషుడు ఏడవ నిజం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ నుండీ విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుండి 1948 వరకు ప్రజలు అలుపెరుగని పోరాటం చేశారు.ఇంతటి సంక్షోభ పరిస్థితిలో భారత్ మరో ముందడుగు వేసింది.శాంత భద్రతా దృష్టిలో పెట్టుకొని 'ఆపరేషన్ పోలో 'పేరుతో పోలీసుల చర్యలు చేపట్టింది.భారత్ చర్యలకు తలొగ్గిన బ్రిటీష నాయకులు హైదరాబాద్ ను 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేశారు. హైదరాబాద్ దాదాపు 82698 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో పంచకోన ఆకృతిలో సుందనవదనంగా హైదరాబాద్ ఉండేది హైదరాబాద్ రాజ్యంలో ప్రస్తుతం ఉన్న తెలంగాణ, కర్ణాటక ,మహారాష్ట్ర,ప్రాంతాలు ఉండేవి.1724 నుండి 1948 వరకు అసాఫ్జాహి అనే రాజులు పాలించారు.క్రీ,శ.1797లో భారత్



జనారల్ గా వచ్చిన వెల్లాస్లీ భారతదేశంలో సైన్య సహకార విధానాన్ని అమలు చేశారు. హైదరాబాద్ రాజ్యం ఒక ప్రిన్సిలి రాష్టంగా మారింది.ఇలా అధికారులు,నాయకులు గ్రామాల్లో తెలంగాణ విలీన (వియోచన) దినోత్సవం ఘనంగా జరుపుకోని అమరవీరుల త్యాగాలను వివరిస్తూ వారికి నివాళులు అర్పించారు.

# కోట మైసమ్మ ఆలయం చుట్టూ సీసీ పనులు

## - భక్తుల సౌకర్యార్థం పనులు చేపట్టిన రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిర

**నాగారం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని కోట మైసమ్మ తల్లి దేవాలయం చుట్టూ భక్తుల సౌకర్యార్థం సీసీ రోడ్డు పనులను రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి ఆధ్వర్యంలో చేపట్టారు.ఆలయం చుట్టూ సీసీ వేయడంతో భక్తులకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగనున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రామ్‌రెడ్డి, కరుణాకర్, సోమేశ్, ఆలయ పూజారి, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కేతేపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**నల్లగొండ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

కేతేపల్లి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేతేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ జాతీయ జెండాను ఆవిష్కరించి, మండల ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిట్టల వెంకట్ మాట్లాడుతూ.. రజాకార్ల, నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవానికి బదులుగా ప్రజా పాలన దినోత్సవంగా పేరు మార్చడం చారిత్రక త్యాగాలను విస్మరించడమేనని విమర్శించారు. ఎంఐఎం పార్టీకి భయపడి విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు అయితగోని అనిత, జిల్లా నాయకులు తాడోజు నరసింహచారి, సమ్మెట విజయలక్ష్మి, గోపనబోయిన కృష్ణ, మండల నాయకులు వీరబోయిన పాలనాగయ్య, ఇరగదిండ్ల పద్మ, నూకల సంధ్య, తిరుగుడు శైలజ, తోవిటి అఖిల్, మున్న నగేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**ఆలేరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రమణారెడ్డి ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అనురాధ దేవి, ఏపీఓ అరుణకుమారి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్కింగ్ స్థలం ఉన్నవారికే షాపింగ్ మాల్స్ పెట్టె అనుమతి ఇవ్వాలి

## - కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## - జగన్ మోహన్ రెడ్డి డిమాండ్

**భువనగిరి,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని ప్రధాన రహదారులపై,షాపింగ్ మాల్స్ అనుమతి ని రద్దు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి మరియు ఏసీపీ ట్రాఫిక్ కివిన్నవించిన బీజేపీ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భువనగిరి పట్టణంలో మెయిన్ రోడ్డు పైన విచ్చలవిడిగా ట్రాఫిక్ నిబంధనలను వ్యతిరేకంగా పెద్ద పెద్ద షాపులు షాపింగ్ మాల్స్,మరియు హోటల్స్ కూరగాయల షాపులు పండ్ల,షాపులు బండ్ల వాళ్ళ వల్ల విపరీతమైన రద్దీతో భువనగిరి పట్టణ ప్రజలు నానా రకాలుగా అవస్థలు ఎదుర్కొం టున్నారు. ప్రయాణికులు అందరూ కూడా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు, విద్యార్థులు, సైతం చాలా అవస్థలు పడుతున్నారు కొత్తగా ఓపెన్ అవుతున్న గరుడ షాపింగ్ మాల్ కు మరియు,గణపతి షాపింగ్ మాల్స్ కు కాని హోటల్స్ కు కాని పార్కింగ్ సౌకర్యం లేకున్నా ఏ రకంగా పర్మిషన్ ఇచ్చారో మున్సిపాలిటీ కమిషనర్ ను ట్రాఫిక్ పోలీస్ వాళ్ళను ప్రశ్నించారు. అదే విధంగా సెల్లార్లు కూడ కిరాయి ఇచ్చి లక్షలు గడిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. పార్కింగ్ వ్యవస్థ లేకుండ ప్రస్తుతం ఓపెన్ అవుతున్న షాపింగ్ మాల్స్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# తెలంగాణలో గిరిజనుల (ఎస్టీ )రిజర్వేషన్‌ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, జీవో జారీ చేసిన చారిత్రక నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయ్యాయి

## - గిరిజన రిజర్వేషన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయానికి నాలుగేళ్లు:

## - డిండి మండలం దేవత్ పల్లిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





**డిండి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల (ఎస్టీ) రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన చారిత్రాత్మక నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా నల్గొండ జిల్లా డిండి మండలం దేవత్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సంబరాలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్త్య రమేష్ మాట్లాడుతూ.. గిరిజన రిజర్వేషన్ల పెంపు అనేది కేవలం ఒక కోటా మార్పు మాత్రమే కాదని, అది గిరిజనుల ఆత్మగౌరవానికి కేసీఆర్ ఇచ్చిన నూతన గౌరవమని కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల హక్కులు, విద్య, ఉపాధి మరియు పారిశ్రామిక ప్రోత్సాహం వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టి గిరిజనుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పనిచేశారని గుర్తుచేశారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి మా తండాలో మా రాజ్యం అనే నినాదాన్ని



నిజం చేసిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని, ఈ చారిత్రక నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా సమస్త గిరిజన, ఆదివాసీ వర్గాల తరపున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సరియ్య నాయక్, మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్, ఉప సర్పంచ్ విజయ్, అలాగే ప్రముఖ నాయకులు అరుణ్ నాయక్, లచ్చిరం నాయక్, ప్రకాష్, కిషన్ బొవోజి, రాము నాయక్, శోభన్, కిషన్, మోతిలాల్, వెంకట్, దాస్రు, మధు శ్రీకాంత్, గ్రామ పంచాయతీ ప్రజలు మరియు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చనుపల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**చనుపల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17 2026**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ నల్లా భూపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజా పాలన స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలోని చౌకధరల దుకాణం వద్ద లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి తో పాటు కలిసి పంపిణీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసి నాగరాజు,మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

## - కోదాడలో సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళా

## - 250కి పైగా కంపెనీలు.. 3,000కు పైగా ఉద్యోగాలు

**నాగారం సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:**

నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో కోదాడ పట్టణంలో సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి నియోజకవర్గం టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ తెలిపారు.

### ఒకే వేదికపై 250కి పైగా కంపెనీలు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమల ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమల పద్మావతి రెడ్డి యువతకు మెరుగైన భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టారని సాయికుమార్ తెలిపారు. చదువుకున్నప్పటికీ ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఒకే వేదికపై ప్రముఖ కంపెనీలను అందుబాటులోకి తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

### 3 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు

మెగా జాబ్ మేళాలో 250కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొన నున్నాయని, వివిధ రంగాల్లో 3,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాలను ఎంపిక చేసుకునేందుకు ఈ మేళా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

### యువత సద్వినియోగం చేసుకోవాలి

కోదాడతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు



పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకుని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొలిపాక సాయికుమార్ కోరారు. యువతకు ఉద్యోగం కుటుంబాలకు భరోసా భవిష్యత్తుకు భరోసా అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాను ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన కొంత నరసయ్య కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ , గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నరసయ్య, శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, బాలస్వామి లక్ష్మణ్ బిక్షపతి వెంకటేష్ మల్లయ్య బలరాం స్వామి బాలారసింహ రవి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ఆలేరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని గ్రావ ుపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కంతి మధు జెండావిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ లు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు ప్రాంతాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతాంగాన్ని ఆదుకోవాలి

## - ఏ. ఐ. కె. ఎం. ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్

**ఆలేరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన ఆలేరు నియోజకవర్గాన్ని ప్రభుత్వం వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని, యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ. ఐ. కె. ఎం. ఎస్.) యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులను ఆదుకోవాలని ఏ. ఐ. కె. ఎం. ఎస్. ఆధ్వర్యంలో ధర్నా చేసారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ... సాగునీరు అందక, వర్షాలు లేక ఆలేరు ప్రాంతంలో ఎకరాలకు ఎకరాలు పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు కోసం వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు పంటలు చేతికి రాక తీవ్ర నష్టాల్లో కూరుకుపోయి, దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఇన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న గంధమల్ల ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ఆలేరు ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని, శాశ్వత ప్రాతిపదికన నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలేరు ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతీ బాధిత రైతుకు ఎకరానికి తగిన నష్టపరిహారాన్ని అందించాలని, ఉపాధి కోల్పోయిన రైతు కూలీలను ఆదుకోవడానికి సహాయక చర్యలు ప్రారంభించాలని సూచించారు. అలాగే వ్యవసాయ రుణాలను మాఫీ చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు భరోసా కల్పించకపోతే బాధితుల తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు




చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, సహాయ కార్యదర్శి బాల మల్లేష్, తమ్మడి అంజయ్య, చిరబోయిన కొమురయ్య, పి రాఘవరెడ్డి, మాలోతు మోతిలాల్, పంజాల మురళి, మేకల వెంకటేష్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, దూసరి వెంకటేష్, విజయలక్ష్మి, మంజుల, కృష్ణవేణి, రవి, మల్లేష్, వినయ్, ఐలయ్య, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన యాత్ర,

## - గిరిజనులతో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు - రాష్ట్ర ట్రై కార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్

**త్రిపురారం 17 ప్రజా జ్యోతి**

గిరిజన యాత్రలో భాగంగా త్రిపురారం మండలంలోని రాగడప గ్రామంలో లోని తండా కాపు వారి గూడెం పాల్తి తండా వస్త్రం తండ దొంగతండ దుబ్బ తండ పలు తండాల నుంచి గిరిజన వాసులు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు జండా ఆవిష్కరించి కెసిఆర్ కు పాలాభిషేకం చేసి, మోటార్ సైకిల్ ర్యాలీలతో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు రాష్ట్ర ట్రై కార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, రాష్ట్ర బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, కాపు వారి గూడెం సర్పంచ్ కృష్ణ నాయక్, రాగడప సర్పంచ్ సఫియా బేగం, చీనా రవి రామచందర్ బుడ్డ గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజన హక్కులను కాపాడుకోవడానికి భారీ ర్యాలీ తో పాల్గొన్నారు.





# ఆలేరులో పోషణ మాసం సిడిపిఓ స్వరాజ్యం రేఖల





**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి సిడిపిఓ స్వరాజ్యం హాజరై మాట్లాడుతూ గర్భవతి పోషణ జీవితానికి పోషణ అనే అంశంపై గర్భిణీ ఒక్కటి మరియు రెండవ త్రైమాసంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భధారణ మరియు బాలింత దశలో ఆరోగ్యం మరియు పోషణ యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు. ప్రసవ సమయంలో సరి చూడవలసిన ఆరోగ్య సూచకలు పోషణ లోపం నివారణ తీసుకోవలసిన చర్యలు అందుబాటులో ఉన్న పోషక ఆహార పదార్థాల జాబితా మరియు గర్భిణీ పాలిచ్చే తల్లుల ఆహారానికి సంబంధించిన అపోహల గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ మరియు బాలింతలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశుధ్యం మరియు చేతులను కడుక్కోవడం మంచిది అన్నారు. ప్రసాదం కోసం తయారీ ప్రసవనంతరం తల్లి బిడ్డ సంరక్షణ నవజాత శిశు సంరక్షణ శిశువులో అపాయకరమైన సాంకేతాలు త్వరగా తల్లి పాలు ప్రారంభించడం కేవలం తల్లిపాలు ఇవ్వడం తల్లిపాల వల్ల ప్రయోజనాలు గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి ,రమణి కుమారి, నజమునిస జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**వలిగొండ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వలిగొండ శాఖ గ్రంథాలయంలో గురువారం జెండాను ఆవిష్కరించారు. శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్కా జంగారెడ్డి, వార్డు మెంబర్ కౌడే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి, పర్సన్ సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బత్తిని వరుణ్ గౌడ్, పిట్టల ఆంజనేయులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పురోహితుని మృతికి నిరసనగా బ్రాహ్మణుల ర్యాలీ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**

తిరుమలగిరి సాగర్ మండలంచింతలపాలెం లో వినాయక చవితి పూజ చేసే వివాదాల్లో మరణించిన దత్తుప్రసాద్ శర్మ మృతికి సంతాపం తెలుపుతూ మిర్యాలగూడ పట్టణంలో గురువారం పురోహితులు, అర్చకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఫ్లైఓవర్ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా, బంగారుగడ్డ చౌరస్తా, అక్కడి నుండి ఈదులగూడ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల పట్ల గౌరవంగా ఉండాలని, వారిపై మానసికంగా ఒత్తిడి గురి చేయ రాదన్నారు. వినాయక మండపాలలో కేవలం వినాయక చవితి పూజలు నిర్వహించు కోవాలని అలా కాకుండా హోమాలు, కుంకుమ పూజలు, చండీహోమాలు చేయడం సరైన విధానం కాదని పురోహితులు సూచించారు. కొన్ని పరిస్థితుల్లోబ్రాహ్మణుల కమిటీ వారు సూచించిన మేరకు చేస్తున్నారని సరయింది కాదన్నారు.ఇష్టారాజ్యంగా వాడవాడలకు విగ్రహాలు పెట్టి పూజారులపై ఒత్తిడి తీసుకురాకుండా మూడు నాలుగు వీధులకు కలిపి ఒక విగ్రహం పెట్టుకొని సరైన పద్ధతులలో పూజ చేయించుకుంటే బాగా ఉంటుందని,అందరూ



అక్కడ చేరుకొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించవచ్చన్నారు. అందువలన అన్ని ప్రాంతాల ప్రజల్లో ఐక్యత ఏర్పడుతుం దన్నారు. వివిధ ప్రాంతాల్లోనీ ప్రజలు జరిగిన విషయాన్ని ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పులి కృష్ణమూర్తి, పూల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, కురుమేటిరాధాకృష్ణశర్మ, చిట్యాల శ్రీనివాస్ శర్మ, నాగేందర్ శర్మ, పిల్ల లోకాచార్యులు, రాఘవా చార్యులు, కిరణ్ కుమార ఆచార్యులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ హమారా ప్రసాద్‌పై ఫిర్యాదు

### - దేశద్రోహం కేసు నమోదు చేయాలని పోలీసులకు వినతి

**ఆలేరు, సెప్టెంబరు 17 (ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కించపరిచేలా హమారా ప్రసాద్ మాట్లాడారని ఆరోపిస్తూ, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సైకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అంబేడ్కర్‌పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు అంబేద్కర్'కల్పిత నాయకుడు' అనే పేరుతో పుస్తకాన్ని విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు భారత పార్లమెంటరీ వ్యవస్థపై, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యతపై, ప్రజల మనోభావాలపై ప్రభావం చూపేలా ఉన్నాయని వారు పేర్కొన్నారు.హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని వారు పోలీసులను కోరారు. ఫిర్యాదుపై పోలీసులు చట్టప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాల్సిగా కోరారు.ఈ కార్యక్రమానికి బైరపాక స్వామి అధ్యక్షత వహించగా గ్యార నరేష్, సంగీ స్వామి, బోడ నరేష్, పాకాల హరీష్,తుంగకుమార్, కందుల నర్సింగ్ మాదిగ, జూకంటి పౌల్, మోత్కురి అయిలయ్య,ఎం.ఎ. ఎక్బాల్, తమ్మడి పద్మారావు, మిట్టపల్లి శంకరయ్య, బైరపాక నాగరాజు, గంపల విజయ్,బైరపాక ఇసాక్, టి. మహేష్, గుడెం మధు, బాకీ శ్రీను, ప్రభాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## నిజాం కాలంలో 1932లో ఏర్పాటు చేసిన నార్కట్‌పల్లి బస్ డిపోకు పూర్వవైభవం తీసుకురావాలి

### - భీంపాక సైదులు

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**



తెలంగాణలో ప్రాచీన బస్ డిపోలలో ఒకటైన నార్కట్‌పల్లి బస్ డిపోకు పూర్వవైభవం తీసుకురావాలని అక్షర వెలుగు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు ప్రభుత్వాన్ని కోరారు. నిజాం కాలంలో 1932లో ఏర్పాటు చేసిన నార్కట్‌పల్లి బస్ డిపో ఒకప్పుడు ఎంతో ప్రాముఖ్యత కలిగిన డిపోగా వెలుగొందిందని, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై కీలక కూడలిగా నార్కట్‌పల్లి ఉండటంతో ఈ డిపో నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడిచేవని ఆయన గుర్తుచేశారు. కాల క్రమేన బస్సు రూట్లు తగ్గిపోవడంతో డిపో ఆదాయం తగ్గి, నష్టాల బాట పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిపోకు విలువైన ఆస్తులు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకొని అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నూతనంగా అభివృద్ధి చేస్తున్న బస్ డిపోల జాబితాలో నార్కట్‌పల్లి డిపోను కూడా చేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆధునిక సౌకర్యాలు, హైటెక్ హంగులతో డిపోను అభివృద్ధి చేయడంతో పాటు, గతంలో నిలిచిపోయిన బస్సు రూట్లను పునరుద్ధరించి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. నార్కట్ పల్లి ప్రాంత ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ డిపో అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, డిపోకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని భీంపాక సైదులు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చెర్వుగట్టులో జాతీయ జెండా ఆవిష్కరణ

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారంచెర్వుగట్టు గ్రామపంచాయతి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చెర్వుగట్టు సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ,మాజీ దేవస్థాన చైర్మన్ మేకల రాజిరెడ్డి ,ఉప సర్పంచ్ అమనగంటి జలంధర్ రెడ్డి ,జిల్లా నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి ,వార్డ్ సభ్యులు రేగట్టే లక్ష్మమ్మ నర్సిరెడ్డి,రేగట్టే ప్రియాంక నరేష్ రెడ్డి,కమ్మంపాటి వెంకటయ్య,వంటే పాక శిరీష శివ,కూకుట్ల శ్రీకాంత్,పిట్టల నాగన్న,ధర్మకర్తలు గౌరీదేవి లక్ష్మయ్య,కొమ్ము శ్రీను,మాజీ వార్డ్ సభ్యులు గంట శేఖర్,గాదరి రాంబాబు,మరియు చీర లింగయ్య,కోక రామలింగం,మరియు గ్రామపంచాయతి కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి,యువజన నాయకులు గౌరీదేవి రాజు, వంటేపాక శేఖర్,కొమ్ము మహేష్,రేగట్టే రాజు,కట్ట సాయి,స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు,మహిళాలు గ్రామపంచాయతి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క రైతు భూ రీసర్వేకి సహకరించాలి

### - మండల తాసిల్దార్ ఆంజనేయులు

**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్క రైతు భూ రీ సర్వేకు సహకరించాలని మండల తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు ఆధ్వర్యంలో భూ రిసర్వే కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు 786 ఎకరాల భూరి సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు

**గుండాల, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి) :**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినవేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలోనీ బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి,స్వీట్లు, రోగులకు పండ్ల, బ్రెడ్, అన్నదాన కార్యక్రమం పలు కార్యక్రమాలునిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, గుండాల మండల ఇన్చార్జ్ కామటి కృష్ణయ్య, భువనగిరి జిల్లా బీజేపీ కోశాధికారి, మండల ప్రభారి గుజ్జ సోమనర్సయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి, బిజెవైఏం నాయకులు మచ్చ వివాకర్ రెడ్డి,జిల్లా మండల వైస్ ప్రెసిడెంట్ బుక్క చంద్ర శేఖర్, వెంపటి సురేష్, ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, ఆవుల సాయితేజ, బీజేవైం మండల అధ్యక్షుడు రొయ్యలఉపేందర్,మండల కోశాధికారి పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, సీనియర్ నాయకులు జక్కుల రామ చంద్రయ్య,యమగని బాలయ్య ,సింగారం సోమరాజు, కాలి శ్రీను, బాలయ్య,రఘుపతి రెడ్డి , కోడెల రవి, నోముల రాములు, కార్యకర్తలు మహిపాల్ రెడ్డి , గొల్లపల్లి సురేష్, దొర్నం రమేష్, దొర్నం గోపాల్, అవిరెండ్ల సతీష్, బంగారోజు సోమన్న, రొయ్యల రామకృష్ణ, అవినాష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన గిరిజన బంధువు కేసీఆర్

## - మండల నాయకుడు ధనావత్ ప్రకాష్ నాయక్

**దామరచర్ల, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**

బిడ్డలకు విద్యా ఉద్యోగాలలో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఆరు శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసిఆర్ దేనని టిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి ధనావత్ ప్రకాష్ నాయక్ అన్నారు. గురువారం దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ,గోనియా తండా,కొత్తపేట తండా, కేతవత్ తండ గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం, పోడు భూముల హక్కులు కల్పించడం,విద్య, ఉపాధి,పారిశ్రామిక ప్రోత్సాహంఅందించడం,గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ఆత్మగౌరవ భవనాల నిర్మాణం గత బి ఆరు ఎస్ పాలనలో జరిగిందన్నారు.గిరిజనుల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన నాయకుడు కేసీఆర్. అని వారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనవత్ స్వాతి శ్రీను నాయక్, మాజీ సర్పంచులు శారద సచిన్ నాయక్, రామ్ సింగ్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు దస్రునాయక్, చిట్టిబాబునాయక్, శంకర్ నాయక్,భీఆర్ఎస్ నాయకులు నాగు నాయక్, శంకర్ నాయక్ తదితరులుపాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో రమావత్ రవీంద్ర కుమార్

## - నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు





**దేవరకొండ,సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**

జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17కు భారతదేశ, తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడం చారిత్రక పరిణామమని పేర్కొన్నారు. ఈ పరిణామం తెలంగాణ ప్రజల చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు.ప్రజల పోరాటాల ఫలితంగానే ప్రజాస్వామ్య పాలన,నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన వైపు తెలంగాణ సమాజం ప్రయాణం సాగిందని రవీంద్ర కుమార్ అన్నారు. ఈ చారిత్రక పరిణామంలో ప్రజల పోరాటాలు, త్యాగాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టామని రవీంద్ర కుమార్ తెలిపారు.ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం గిరిజనుల సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం తీసుకున్న ముఖ్యమైన నిర్ణయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక సామాజిక-ఆర్థిక నివేదికలోనూ 2022 సెప్టెంబర్ 30న ఎస్టీ రిజర్వేషన్ 6% నుంచి 10%కు పెంచినట్లు పేర్కొంది.3,146 తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని రవీంద్ర కుమార్ అన్నారు.తండాలకు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు స్థానికంగా పరిపాలనా అవకాశాలు పెరగడానికి ఈ నిర్ణయం దోహదపడిందని పేర్కొన్నారు.మిషన్ భగీరథతో పాటు విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో తండాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని రవీంద్ర కుమార్ తెలిపారు.గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు గిరిజన సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాల గొంతుకకు, ప్రజల ప్రశ్నించే హక్కుకు రక్షణ ఉండాలని రవీంద్ర కుమార్ అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కోరారు.ప్రస్తుత పాలనలో ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రజల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని రవీంద్ర కుమార్ అన్నారు.

# ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

## - ఎంఈఓ ఛత్రు నాయక్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు గరిడేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్)లో నిర్వహించనున్నట్లు ఎంఈఓ పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు.ఈ పోటీలు ఈ నెల 18,19 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్నాయి.18న అండర్-14,అండర్-17 బాలికలకు,19న అండర్-14, అండర్-17 బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. పోటీలు ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుంచి హాజర య్యే క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు,క్రీడా మైదానాన్ని సిద్ధం చేసినట్లు ఎంఈఓ తెలిపారు.విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు.పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీ, షీల్డ్,మెడల్స్ అందజేయడంతో పాటు,ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఎంఈఓ పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు.క్రీడాకారు లు,పీడీలు, పీఈటీలు,క్రీడాభి మానులు అధిక సంఖ్యలో పాల్గొని నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు.

# పల్లా సుధీర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**






దేవరకొండ మండలం పద్మట్ పల్లి గ్రామానికి చెందిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ పల్లా నరసింహారెడ్డి కుమారుడు పల్లా సుధీర్ రెడ్డి దశదిన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ పల్లా సుధీర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సుధీర్ రెడ్డి అకాల మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీవ్ర విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, తాము ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ నివాళులర్పించిన వారిలో ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, లోకసాని శ్రీధర్ రెడ్డి, దొండేటి మల్లారెడ్డి, ఆవిరినేని గోపాల్ రావు, దొంతినేని వెంకటేశ్వరరావు, జటావత్ హరినాయక్, కొర్ర రామ్ సింగ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ఆలేరు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత నిజాం నిరంకుశ పాలన నుంచి 1948 సెప్టెంబర్ 17న విమోచన కలిగిందని తెలియజేశారు నిజాం కాలంలో రజాకార్లు తెలంగాణ పల్లెలను దోచుకోవడమే కాకుండా చిత్రహింసలకు గురిచేసి ప్రజల మాన ప్రాణ రక్షణ లేకుండా అనేక చిత్రహింసలకు గురి చేశారని గుర్తు చేశారు. రజాకార్లకు వ్యతిరేకంగా ఆనాడు అనేకమంది తమ ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన వారిలో ఆరుట్ల కమలాదేవి రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి దొడ్డి కొమురయ్య శాఖల ఐలమ్మ మగ్దుం మొయినుద్దీన్ షేక్ బందగి పుచ్చలపల్లి సుందరయ్య భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మొదలైన వారితో పాటు నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు నాయకులు రైతులు మహిళలు విరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేశారు. భారతదేశానికి బ్రిటిష్ ప్రభుత్వం నుంచి స్వాతంత్రం వచ్చిన మన తెలంగాణ పాలిస్తున్న నిజాం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ఉండగా ఆనాటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్ మొట్టమొదటిసారిగా మన భారత సైన్యంతో ఆపరేషన్ పోలో 1948 సెప్టెంబర్ 13 నుంచి



సెప్టెంబర్ 17 వరకు దాడి చేసి తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి సెప్టెంబర్ 17న విముక్తి కలిగించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని ఉప సర్పంచ్ గడ్డం ఇస్తారు వార్డు సభ్యులు కొత్తపల్లి రేణుక వడ్ల సోమయ్య చౌడబోయిన లావణ్య పోచమని పోతారం కనకయ్య చౌడబోయిన ఆంజనేయులు చౌడబోయిన అనిత మహేష్ మరియు వడ్ల ప్రశాంత్ ఇండ్ల నరేష్ స్వామి వడ్ల సిద్ధులు చౌడబోయిన పరశు రాములు కనకయ్య పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**నిడమనూరు,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంకతి సత్యం ,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఇమామ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై విజయ్ ,జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,వివిధ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ,సర్పంచ్ శ్రీమతి శేషరాజు సంధ్య,మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ ,మార్కెట్ కార్యదర్శి సిబ్బంది ,ఔట్సోర్సింగ్ ,వంగాల అనిల్ కుమార్,పోలగాని పరుశురాం, గంగుల గురువయ్య, మన్నెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**హాలియా,సెప్టెంబర్17(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆలయంలో నిర్వహించిన మహాయజ్ఞంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హాలియా పట్టణ కార్పొరేటర్ యూనియన్ సంఘం అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుమారు వంద బైకులతో పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. వేడుకల ముగింపుగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు



చేశారు.కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చెన్నోజు మోహనాచారి,గోల్డ్ షాప్ యూనియన్ అధ్యక్షుడు కటకం మురళిచారి,గౌరవ అధ్యక్షుడు కటకం శంభోజికాచారి,సొనగంటి సాగరాచారి, శ్రీనివాసాచారి, కంచోజు కృష్ణమాచారి,పోలోజు శంకరాచారి,పరిపూర్ణాచారి, తౌడోజు యాదగిరిచారి,తారక బ్రహ్మాచారి,ద్రోణాచారి, లక్ష్మణాచారి, అంజయ్య చారి, శివచారి, కోటయ్యచారి, నరేష్‌చారి, సత్యనారాయణ చారివెంక టాచారి గోవిందయ్య చారి, యుగంధర్ చారి,ధర్మచారి, గణేష్‌చారి,కృష్ణచారి, ఆంజనేయచారి,నాగచారి, కొండలచారి, రాజశేఖర్‌చారి, మహేంద్రచారి,లక్ష్మయ్యచారి, గొట్టిముక్కల నరసింహ చార్యులు, రాంబాబుచారి,మల్లయ్యచారి, రాజేష్‌చారి,సాయిచారి,ప్రేమ్ కుమార్,నిఖిల్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పాదయాత్ర కాదు పొర్లుదండాలు పెట్టిన ప్రజలు పట్టించుకోరు..

- కెసిఆర్ కుటుంబం వందల ఎకరాలు భూములు సంపాదించారు..
- నేను ప్రజల అభిమానాన్ని సంపాదించా..- 2028 నాటికి ఎస్ఎల్బీసీ పూర్తి చేయడమే నా లక్ష్యం..
- నల్లగొండ నియోజక వర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతా..
- ప్రతి గ్రామానికి డబుల్ రోడ్డు వేయిస్తా..- విపత్కర పరిస్థితులలో రైతులకు అండగా ఉంటాం..
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.
- తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లో రూ.166 కోట్ల,రహదారి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన..





**నల్గొండ సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి ):**

2028 నాటికి ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణాన్ని పూర్తి చేసి నల్లగొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంత్రిగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. గురువారం తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లో పలు అభివృద్ధి, రహదారి విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

## రూ.166 కోట్ల పనులకు శంకుస్థాపన..

తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి నుంచి కంకణాలపల్లి, తందార్‌పల్లి, ఖాజీరామారం వరకు రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రంలో రూ.111 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి, రహదారి విస్తరణ పనులకు, మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో రూ.35 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

## ప్రజల అభిమానమే తన సంపద..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. గత పాలనలో రాష్ట్రంపై భారీ అప్పులు మిగిలాయని, వాటిని అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. కేటీఆర్ పాదయాత్ర చేసినా, ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా ప్రజలు పట్టించుకోరని వ్యాఖ్యానించారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలు భూములు, ఆస్తులు పెంచుకున్నారని మంత్రి ఆరోపించారు. తాను మాత్రం ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నానని పేర్కొన్నారు.

## ఎస్ఎల్బీసీ పూర్తి.. రైతులకు సాగునీరు..

ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణం పూర్తయితే నల్లగొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందడంతోపాటు రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఏర్పడుతుందని మంత్రి అన్నారు. సొరంగ మార్గం కూలిపోయిన అనంతరం పనులను తిరిగి ప్రారంభించామని, ఇప్పటివరకు 600 మీటర్ల పనులు పూర్తయ్యాయని వివరించారు. సొరంగ నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందిస్తే తన జీవితం ధన్యమవుతుందని అన్నారు.

## రహదారుల అభివృద్ధికి పెద్దపీట..

రాష్ట్రవ్యాప్తంగా రూ.23 వేల కోట్లతో ఆర్అండ్‌బీ రహదారులు, రూ.16 వేల కోట్లతో పంచాయతీరాజ్ రహదారులు నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నల్లగొండ నియోజకవర్గంలో ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో ఆర్అండ్‌బీ రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో రూ.30 లక్షలతో రహదారులు, మురుగుకాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.రహదారి సౌకర్యాలు మెరుగుపడితే వాణిజ్యం, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించి వాటి స్వరూపాన్ని మార్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.



## రూ.200 కోట్లతో 220 కేవీ సబ్‌స్టేషన్..

తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లో భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా రూ.200 కోట్ల వ్యయంతో 220 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం పజ్జూరు సమీపంలో 10 ఎకరాల స్థలాన్ని అధికారులు గుర్తించినట్లు వెల్లడించారు. దుప్పలపల్లికి సబ్‌స్టేషన్ మంజూరు చేశామని, వచ్చే వారంలో సబ్‌స్టేషన్‌తోపాటు స్వయం సహాయక సంఘాల సమభావన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు అందనున్న నేపథ్యంలో అవసరమైన గ్రామాల్లో సబ్‌స్టేషన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సిలార్ మియాగూడెం చెరువును నింపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సంక్షేమ పథకాలతో పేదలకు అండ..

రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధితోపాటు పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తున్నామని వెల్లడించారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసినట్లు గుర్తుచేశారు.రైతులకు అండగా ఉంటాం.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనా రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, ఆర్అండ్‌బీ అధికారులు, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**నూతనకల్..సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆర్ నాగరాజు సంక్షేమ వసతి గృహాలలో అధికారులు అంజయ్య లింగరాజు జ్యోతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, డబ్లింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి...!

## - డిఆర్ఎం గోపాలకృష్ణన్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):**

అమృత్ భారత్ నిదులతో చేపట్టిన రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ, రైల్వే డబ్లింగ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ ఆదేశించారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్, గూడ్స్ యార్డు రీ మోడలింగ్ పనులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మాణం లో ఉన్న పలుపనులను సుమారు 4 గంటల పాటు పరిశీలించారు. రెండో నెంబర్ ప్లాట్ ఫామ్ పై ఉన్న సిగ్నల్ ఫోకస్ డిస్ ప్లే పనిచేయకపోవడంతో తక్షణం వాటిని మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. గూడ్స్ షెడ్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని అవసరమైతే అదనపు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నడికుడి-బీబీనగర్ రెండు లైన్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఆయన వెంట రైల్వే శాఖ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





# దేవరకొండలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## అమరవీరులకు నివాళులర్పించిన బీజేపీ నేతలు

**దేవరకొండ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**





తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ టౌన్ మరియు దేవరకొండ రూరల్ మండల పరిధిలో గురువారం నాడు విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవరకొండ అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ నాయకులు కేతావత్ లాలూ నాయక్ మరియు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బిక్షపతి ముఖ్య అతిథులుగా పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాటి విమోచన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలన మరియు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహనీయుల బలిదానాలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. సెప్టెంబర్ 17 చరిత్రను మరియు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ధైర్యసాహసాలు మరియు దేశభక్తి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సమైక్యత, అఖండత మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నానో ఎరువులతో అధిక దిగుబడులు..

## - మేళ దుప్పలపల్లిలో ఇఫ్కో రైతుల అవగాహన సదస్సు..

## - మోదీ జన్మదినం సందర్భంగా దీపాలు వెలిగించిన రైతులు..





**నల్లగొండ సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి):**

నానో ఎరువుల వినియోగంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఇఫ్కో ఉమ్మడి నల్లగొండ జిల్లా మేనేజర్ వెంకటేష్ తెలిపారు. నల్లగొండ మండలంలోని మేళ దుప్పలపల్లి గ్రామంలో ఇఫ్కో ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సును గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంధ్యారాణి నరసింహారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఫ్కో ఉమ్మడి నల్లగొండ జిల్లా మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ.. నానో డీఏపీ, నానో యూరియా ఎరువులు పంటలకు అవసరమైన పోషకాలను అందించి మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదలకు దోహదపడతాయని తెలిపారు. వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. గ్రామ సర్పంచ్ సంధ్యారాణి మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు.

**ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు..**

అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా రైతులు దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలిపారు. మోదీకి భగవంతుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి ఆగ్రో ట్రేడర్స్ శ్యాంసుందర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఆలకుంట్ల సునీల్, నందిపాటి శ్రీకాంత్, రైతులు బోగరి లింగయ్య, కోమటిరెడ్డి యాదగిరిరెడ్డి, యాస వెంకట్ రెడ్డి, జేరిపోతుల బిక్షంగౌడ్, నకిరేకంటి ముసలయ్య, కోమటిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, కొండపల్లి సందీప్, చింతల వినయ్, ఆలకుంట్ల ప్రకాష్, ఆలకుంట్ల పిచ్చయ్య, ముత్యాల వెంకటరెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా విమోచన దినోత్సవం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి మండల వ్యాప్తంగా గురువారం వేడుకలు నిర్వహిం చారు. మండలంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో,పోలీస్ స్టేషన్ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీలలో అధికారులు, సిబ్బంది ,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ ప్రాంత ప్రజలు స్వేచ్ఛ కోసం సాగించిన పోరాటాన్ని, ఎందరో ఉద్యమకారుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం తెలంగాణ చరిత్ర,విమోచన దినోత్సవ ప్రాధాన్యతపై మాట్లాడారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను నేటి తరం గుర్తుంచుకోవాలని,వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు విమోచన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడంతో మండలవ్యాప్తంగా తెలంగాణ చరిత్ర,పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకునే వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో కార్యాలయంలో ఇన్చార్జి డిటి కే. నాగేందర్,ఎస్సై శ్రీకాంత్ గౌడ్,ఎంపీడీవో సరోజ,రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్,అధికారులు, ఉద్యోగులు,పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువత,స్థానికులు పాల్గొన్నారు.

## దేవరకొండ గణేష్ నగర్ కాలనీ వినాయక ఉత్సవాలకు రూ. 5,000/- విరాళం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని 12వ వార్డు గణేష్ నగర్ కాలనీలో వైభవంగా జరుగుతున్న శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని విరాళంగా ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ... కాలనీవాసులంతా ఐక్యతతో, ఆధ్యాత్మిక చింతనతో ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా జరుపుకోవాలని కోరారు. ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందరికీ ప్రసాదించాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, నాయకులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నేనావత్ కిషన్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు

## - జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్





**హాలియా,సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):**

వినాయక నిమజ్జన ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదరహితంగా ప్రక్రియ పూర్తయ్యేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.గురువారం నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అల్లీనగర్ (14వ మైలురాయి) సమీపంలో ఉన్న నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాలువ వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 22 నుండి 25వ తేదీ వరకు నిమజ్జనం కొనసాగే అవకాశం ఉన్నందున ఎన్ఎస్పీ ప్రధాన కాలువలో నీటిమట్టం తగ్గకుండా ఒకే స్థాయిలో ఉండేలా ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జనం జరిగే నాలుగు రోజుల పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ 24 గంటల పెట్రోలింగ్,బందోబస్తు నిర్వహించాలని స్పష్టం చేశారు.స్థానిక గజ ఈతగాళ్లను, ఆపదమిత్ర వాలంటీర్లను, 12వ బెటాలియన్ పోలీసు బలగాల సేవలను నిమజ్జన ఘాట్ల వద్ద నిరంతరం అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, నిమజ్జనం తర్వాత కాలువలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ప్రత్యేక సిబ్బందిని, వాహనాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి,డీఎస్పీ రవి,సీఐ రాఘవరావు,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,ఎస్ఐ సాయి ప్రశాంత్,ఇంజనీరింగ్, పోలీస్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## దేవరకొండలో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 17,( పజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని 5వ వార్డులో ఈశ్వర పుత్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ దర్శించుకున్నారు. దేవరకొండ నియోజకవర్గంలోనే అతిపెద్దదిగా పేరొందిన ఈ మండపంలో ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. ఆ లంబోదరుని ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే దేవరకొండ ప్రాంతం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని వారు స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, పాక్స్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుభాష్ గౌడ్, నాయకులు నేనావత్ కళ్యాణ్ నాయక్, నేనావత్ రమేష్ నాయక్, నేనావత్ గణేష్ నాయక్ ఉన్నారు. వీరితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు విశేషంగా పాల్గొని పూజా కార్యక్రమాలను జయప్రదం చేశారు.



## కుకుడాల అనసూర్య మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణానికి చెందిన వనం జగదీశ్వర్ అత్త కుకుడాల అనసూర్య మృతి అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం జరిగిన అనసూర్య దశాదిన కర్మ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనసూర్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. ఈ నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇస్లావత్ అభిషేక్, పగిడిమర్రి సతీష్, వల్లసాని వెంకన్న తదితరులు ఉన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం భారతదేశ చరిత్రను నలుమూలలా వ్యాపింపజేస్తూ, భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, అవినీతి రహిత పాలన అందిస్తున్న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య, నాయకులు దోగుపర్తి సుభాష్, జెల్లా లక్ష్మీనారాయణ, మన్యం పద్మారెడ్డి, రాపోలు స్వామి, శనగొండ భిక్షమాచారి, భాస్కర్ చారి, హరిబాబు, సత్యనారాయణ, శివకుమార్ చారి, కంభంపాటి శివరంజన్, రమేష్, మధు, నరేష్, లింగస్వామి, సురేష్, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# బీమా పథకంతో కుటుంబానికి భరోసా

## - రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా సాయం

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**




తక్కువ మొత్తంలో ప్రీమియం చెల్లించి తీసుకున్న బీమా పాలసీ కుటుంబానికి ఆపద సమయం లో ఆర్థిక భరోసాగా నిలిచింది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా మృతుడి కుటుంబానికి రూ.2 లక్షల బీమా సాయం అందింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన అనంత్ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన జీవించి ఉన్న సమయం లో ముందుచూపుతో బ్యాంక్ ఆఫ్ బరోడా, కీతవారిగూడెం శాఖలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో కేవలం రూ.436 ప్రీమియంతో బీమా పాలసీ తీసుకున్నారు. సైదులు మృతి అనంతరం పాలసీలో నామినీగా ఉన్న ఆయన భార్య అనంతు శైలజకు రూ.2 లక్షల బీమా క్లెయిమ్ చెక్కును గురువారం అందజేశా రు. సూర్యాపేట జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ భార్గవ వర్మ సంయుక్తం గా చెక్కును అందించారు. ఈ సందర్భంగా వెంకట నాగప్రసాద్ మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందిన సమయంలో ఇలాంటి బీమా పథకాలు ఆ కుటుంబానికి కొంత ఆర్థిక అండగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటు హుజూర్‌నగర్ కౌన్సిలర్లు గోపి, శ్రవణ్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇది విలీనం కాదు - విమోచనం

## ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్







**దేవరకొండ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ సమాజం నిరంకుశ నిజాం పాలన నుండి సాధించుకున్నది కేవలం విలీనం కాదు, అది పూర్తి విమోచనం" అని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటంలో ఎందరో ఉద్యమకారులు, రైతులు, యువత తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి ధైర్యం, అచంచలమైన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ విమోచన ఉద్యమ అసలు సిసలైన చరిత్రను నేటి యువతకు, విద్యార్థులకు నిష్పక్షపాతంగా తెలియజేయాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చరిత్రను వాస్తవిక దృక్పథంతో అధ్యయనం చేసి, దేశ సమైక్యతను, ప్రజాస్వామ్య విలువలను, సామాజిక బాధ్యతలను కాపాడేందుకు యువతరం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొని, ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులు అర్పిస్తూ, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు.

# గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా 'ప్రజాపాలన దినోత్సవం'

## ప్రభుత్వ కార్యాలయాల్లో మిన్నంటిన జెండా ఆవిష్కరణ సంబరాలు

**గుడిపల్లి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి) :**

గుడిపల్లి మండల హెడ్ క్వార్టర్స్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఈరోజు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తొలుత గ్రామ పంచాయతీ ఆవరణంలో, ఆ తర్వాత వరుసగా వెటర్నరీ హాస్పిటల్, అంగన్‌వాడీ స్కూల్, అగ్రికల్చర్ ఆఫీస్, పిహెచ్సి సెంటర్, ఎంపీడీవో ఆఫీస్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ మరియు ఎమ్మార్వో ఆఫీసులలో జాతీయ పతాకాన్ని సగర్వంగా ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ అధికారులు, పిహెచ్సి వైద్య సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, గ్రామ పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవశిల్పి విశ్వకర్మకు ఘనంగా పూజలు.. పట్టణంలో ర్యాలీ





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

సృష్టికి మూలకర్త, దేవశిల్పి భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో విశ్వ బ్రాహ్మణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వకర్మ భగవానుడి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.

అనంతరం విశ్వకర్మ భగవానుడి చిత్రపటాన్ని అలంకరించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ జయంతి విశిష్టతను వివరిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. దేవశిల్పి విశ్వకర్మను స్మరించుకుంటూ ఆయన చూపిన సృజనాత్మకత, నైపుణ్యం, కష్టపడి పనిచేసే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు, యువత, మహిళలు, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవంలో సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు బృందం సందడి

### - 50 మంది మహిళా కళాకారులతో

### కళ్లు చెదిరే డప్పు విన్యాసాలు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర 79వ విమోచ న దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి న ప్రత్యేక కార్యక్రమంలో సూర్యా పేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు కళా బృందం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. అకా డమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు ఆధ్వర్యంలో 50 మంది మహిళా డప్పు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక విన్యాసాలతో ప్రేక్షకులను అలరించారు. ప్రధాన కార్యక్రమంలో ఉత్సాహభరిత మైన డప్పు వాయిద్యంతో పాటు సమన్వయంతో కూడిన విన్యాసాలను ప్రదర్శించారు. మహిళా కళాకారుల డప్పు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు తెలిపారు .హుజూ ర్ నగర్ నియోజకవర్గంలోని అప్పన్నపేట,పొనుగోడు, హనుమంతులగూడెం, పరెడ్డిగూడెం,దిర్శించర్ల, శ్రీనివాసపురం, గానుగబండ, కల్మల్‌చెరువు తదితర గ్రామాలకు చెందిన కళాకారులు ఈ డప్పు బృందంలో పాల్గొన్నారు. గ్రామీణ కళారూపమైన డప్పుకు రాష్ట్రస్థాయి వేదికపై గుర్తింపు తీసుకురావడంతో పాటు, మహిళా కళాకారులు తమ ప్రతిభను చాటుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సి.పీ.రాధాకృష్ణన్,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల,కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ తదితరులు హాజరయ్యారు.





# విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

### -పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఆదర్శనీయం

### -సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా





**హుజూర్ నగర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలం లింగగిరి జెడ్పీహెచ్ఎస్‌లో నూతనంగా నిర్మించిన కళావేదికను ఆయన ప్రారంభించారు. లింగగిరికి చెందిన హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్ బురకల సత్యనారాయణ తన తండ్రి రాములు జ్ఞాపకార్థం పాఠశాలలో కళావేదికను నిర్మించడంతో పాటు 100 కుర్చీలు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ. 10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5 వేల నగదు బహుమతులు అందించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి పి.సందీప్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి లక్ష్మీనాయక్, యోగివేమన యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ బెల్లంకొండ రాజశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన వేడుకల్లో అంజన పల్లి గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు

**త్రిపురారం 17 (ప్రజా జ్యోతి)**

త్రిపురారం మండల కేంద్రంలోని అంజనపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రజాపాలన దినోత్సవం వేడుకలను అంజన పల్లి గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కందుల వెంకటేశ్వర్లు గారు ఉప సర్పంచ్ బుర్రి ఎల్లయ్య గారు గ్రామ కార్యదర్శి శ్రీమతి శ్రీ సునీత గారు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మడుపు సైదయ్య ల తో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువ నాయకులు మడుపు బంగారి మడుపు మహేష్ మడుపు శ్రీనివాస్ కలకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, విద్యాసంస్థల్లో, రాజకీయ పార్టీల కార్యాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా వందనం చేశారు. ఉత్సవాల్లో భాగంగా తొలుత తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్యాలయం, పీహెచ్‌సీ, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో వరుసగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో మండల తహశీల్దార్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు..

## - నల్గొండ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం..- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## - ప్రజా పాలనతో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట..- రైతులు, మహిళలు, యువతకు అండగా ప్రభుత్వం.. - జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం..







**నల్గొండ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించి నల్గొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా అందిస్తున్నామని, జిల్లాలో 2,34,281 మంది రైతులకు రూ.2,005.01 కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి నల్గొండ ఎస్ఎల్‌బీసీ వద్ద రూ.3.50 కోట్లతో మహిళా పెట్రోల్ బంక్, రూ.2.50 కోట్లతో నీలగిరి మహిళా మార్ట్ ఏర్పాటు చేశామన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, చేయూత పింఛన్లతో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మొదటి విడతగా 17,873 ఇందిరమ్మ ఇళ్లను రూ.459 కోట్లతో పూర్తి చేశామని, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. నకిరేకల్‌లో రూ.32 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, పలు విద్యాసంస్థలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు 2,062 ఎకరాలు సేకరించి రూ.442 కోట్లు చెల్లించామని, బ్రాహ్మణ వెల్లెముల భూసేకరణ 90 శాతం పూర్తయిందని వివరించారు. నల్గొండ బైపాస్ రోడ్డుకు రూ.596 కోట్లు, వివిధ రహదారులు, కాలువల పనులకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. భూభారతి దరఖాస్తుల్లో 99.21 శాతం పరిష్కరించామని, ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంతో అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవర్, అదనపు కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణలో రూ.20 లక్షల బహుమతి సాధించిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు మంత్రి చెక్కును అందజేశారు.

# ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం

## - మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండాగా,రైతులు,వ్యవసాయ కూలీలు, పేదల హక్కుల కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలంలోని పొనుగోడు,వెలిదండ గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలను నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యం లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి,విముక్తి కోసం నాటి రైతులు కూలీలు సాగించిన పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. అమర వీరుల త్యాగాలను స్మరించు కోవడం అంటే వారి పోరాట స్ఫూర్తిని నేటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొనసాగించడమేనన్నారు. రైతులు,వ్యవసాయ కూలీలు,పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పదవుల కంటే ప్రజా ప్రయోజనా లకే ప్రాధాన్యత ఇస్తూ,ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.



అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, రైతులు,యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. ప్రజా ఉద్యమాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మం, సిఐటియు జిల్లా నాయకులు శీను,మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్, సీపీఐ(ఎం) నాయకులు,కార్యకర్తలు, రైతులు,వ్యవసాయ కూలీలు, యువత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా రఘు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు భరోసా కల్పిస్తున్నారు. మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కోదాటి సైదులు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రఘు సైదులు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఆపదలో కార్యకర్త కుటుంబానికి అండగా నిలవడం ద్వారా రఘు తన నాయకత్వ బాధ్యతను చాటుకున్నారని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కృష్ణ, సైదులు,శంబిరెడ్డి,వేణు యాదవ్ నల్లపాటి భాస్కర్,వెంకటరెడ్డి, దేవర బాలకృష్ణ,గడ్డం అనిల్, కొంపెల్లి సోమయ్య,కామర్ల రవి, గుంటి వెంకటేశ్వర్లు,దేవర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాల ఫలమే తెలంగాణ..
# త్యాగధనుల స్ఫూర్తితో పేదల సంక్షేమం..

### - తెలంగాణ సాధన పోరాటాల స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలి..

### - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**



ఎన్నో పోరాటాలు, త్యాగధనుల కృషి ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా పరిషత్ కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆపరేషన్ పోలోలో భాగంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ నిజాం పాలన నుంచి విముక్తి పొందిందని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో త్యాగధనులు అనేక పోరాటాలు చేశారని, భూమి కోసం, విముక్తి కోసం సాగిన ఉద్యమాల ఫలితంగా తెలంగాణ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ



పోరాటాలను, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఉద్యోగులందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డీఆర్వో దశరథ్, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**వలిగొండసెప్టెంబర్17 (ప్రజాజ్యోతి న్యూస్):**

మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సెప్టెంబర్ 17 ణ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన దినోత్సవం, సందర్భముగా వివిధ ప్రభుత్వ కార్యాలయల వద్ద అధికారులు, వివిధ ప్రయివేటు కార్యాలయల వద్ద ప్రజా ప్రతినిధులు జాతీయ జండాలు ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి,మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, పిఏసిఎస్ ఛైర్మెన్ గరిసే రవి, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహషీల్దార్ దశరథ, వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాగత మహోత్సవం వేడుక

**వలిగొండ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి న్యూస్):**





మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్వాగత మహోత్సవం వేడుకను ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగత మహోత్సవం ను విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తీన్మార్ డ్యాన్సులతో సందడి చేశారు. కళాశాల అధ్యాపకులు సైతం ప్రత్యేక నృత్య ప్రదర్శనలు చేసి విద్యార్థులను అలరించారు. విద్యార్థులు, అధ్యాపకుల నృత్య ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణంలో ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్వాగతం పలికారు. కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులు ఎలాంటి సంకోచం లేకుండా అధ్యాపకులతో మమేకమై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ అనుభవాలను ప్రథమ సంవత్సరం విద్యార్థులతో పంచుకుంటూ వారికి మార్గదర్శకంగా నిలవాలని అన్నారు.విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమైందని, ఈ రెండేళ్లను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరస్పరం స్నేహభావంతో మెలుగుతూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పరశురాములు, హనీఫ్, వెంకటాచారి, మురళి, విజయ్ కుమార్, సురేష్, బిక్షం, స్వప్న, సైదా, రవి, కృష్ణ, గణేష్ కుమార్, గోపి, మృదుల, ఆనంద్ తదితరులతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విహెచ్ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

### వల్లాలలో జాతీయ జెండా ఆవిష్కరణ..

### - అమరవీరులకు నివాళులు

**నల్లగొండ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు బి. హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.







## హాలియాలో వైభవంగా 'ప్రజా పాలన' దినోత్సవం

### - జాతీయ జెండా అవిష్కరించిన

### మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్ 17:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలోని ప్రతి ఒక్కరికీ అందేలా శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పట్టణ సర్వాంగీణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, అధికారులు,సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## ఆలేరులో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**ఆలేరు సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గురువారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నవరాత్రులు పురస్కరించుకొని ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆలేర్ పట్టణంలో 45, మండలంలో మొత్తం 150 వినాయక విగ్రహాలు ప్రతిష్టించినట్టు ఆయన వివరించారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన మండలంలోని గోధుమ కుంట, రాఘవపురం, సాయి గూడెం చెరువులను పరిశీలించి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఐ వివరించారు. పోలీస్ ఫ్లాగ్ మార్చ్ లో ఆలేరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్, ఎస్సై వినయ్ స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.